

# రండి, నన్ను వెంబడించుము— మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజము కొరకు




సువార్త గ్రంథాలయము యాప్ మరియు *comefollowme.lds.org* వద్ద ఈ వనరులను కనుగొనుము.

## ప్రత్యేకమైనదేమిటి?

ఈ కడవరి దినాలలో, దేవుడు యాజకత్వమును పునఃస్థాపించాడు మరియు ఆయన కార్యమును నెరవేర్చుటకు సహాయపడుటకు యాజకత్వము కోరములు మరియు ఉపశమన సమాజమును ఏర్పాటు చేసాడు (మోషే 1:39 చూడుము). కనుక ప్రతీ ఆదివారము మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజ సమావేశాలందు కూడు కొన్నప్పుడు, ఆయన కార్యమును మనము ఎలా నెరవేరుస్తామో చర్చించి, ప్రణాళిక చేయుటకు మనము సమావేశమవుతాము. అందువలనే ఈ సమావేశాలు తరగతుల కంటే ఎక్కువైనవి కావాలి. అవి రక్షణ కార్యము గురించి సలహా ఇచ్చుటకు, ఆ కార్యము గురించి సంఘ నాయకుల యొక్క బోధనలనుండి కలిసి నేర్చుకొనుటకు, మరియు దానిని నెరవేర్చుటకు నిర్వహించుటకు, కూడా అవకాశాలు. మన ఆదివారపు సమావేశాలకు ఈ మార్పులు, ఈ ఉద్దేశాలను నెరవేర్చుటకు మనకు సహాయపడతాయి.

### నెలవారీ ప్రణాళిక

ఆదివారపు మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజ సమావేశాలు ఈ నెలవారీ ప్రణాళికను అనుసరిస్తాయి:

| వారము | ఉద్దేశము |
|---|---|
| మొదటి ఆదివారము | స్థానిక బాధ్యతలు, అవకాశాలు, మరియు సవాళ్ళు గురించి కలసి సంప్రదించుము మరియు పని చేయుటకు ప్రణాళికలు చేయుము. |
| రెండవ మరియు మూడవ ఆదివారములు | అధ్యక్షత్వము లేక గుంపు నాయకులు, లేక, అప్పుడప్పుడు, బిషప్ లేక స్టేకు అధ్యక్షుని చేత ఎంపిక చేయబడిన ఇటీవల సర్వసభ్య సమావేశ సందేశాలను చదువుము. |
| నాలగవ ఆదివారము | ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండుమంది అపోస్తులుల కోరము చేత ఎంపిక చేయబడిన ప్రత్యేక విషయమును చర్చించుము. |
| ఐదవ ఆదివారము | బిషప్రిక్ చేత ఎంపిక చేయబడిన ఒక విషయమును మాట్లాడుము. |

### మన సమావేశాల కొరకు నమూనా

మన ప్రతీ మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజ సమావేశాలలో, దేవుని కార్యమును నెరవేర్చుటకు ఒక నమూనాను మనము అనుసరిస్తాము.

1. (ఒక అధ్యక్షత్వము లేక గుంపు నాయకుని చేత నడిపించబడి) గత యాజకత్వము లేక ఉపశమన సమాజ సమావేశాలలో పొందబడిన భావనలను మరియు ఆహ్వానములనుండి కలిగిన అనుభవాలను పంచుకొనుము.
2. కలిసి సంప్రదించుము (మొదటి ఆది వారము, అధ్యక్షత్వ సభ్యుడు లేక గుంపు నాయకుని చేత నడిపించబడి), లేక కలిసి నేర్చుకొనుము (పిలవబడిన ఒక బోధకుని చేత నడిపించబడి, రెండవ, మూడవ, మరియు నాలగవ ఆది వారములు).
3. ఒక గుంపు లేక వ్యక్తులుగా పనిచేయుటకు ప్రణాళిక చేయుము (అధ్యక్షత్వ సభ్యుని చేత లేక గుంపు నాయకుని చేత నడిపించబడి).





## మొదటి ఆదివారపు సలహాసభలు

ప్రతీ నెల మొదటి ఆదివారమున, కోరము, గుంపు, మరియు ఉపశమన సమాజ సమావేశాలు ఒక బోధకుని చేత బోధించబడిన పాఠమును కలిగియుండదు. బదులుగా, అధ్యక్షత్వములు లేక గుంపు నాయకులు ఒక సలహా సభను నడిపిస్తాయి. ప్రతీ కోరము, గుంపు, లేక ఉపశమన సమాజము స్థానిక బాధ్యతలు, అవకాశాలు, మరియు సవాళ్ళు గురించి కలిసి సంప్రదిస్తాయి; ఒకరినొకరి నుండి అంతర్జ్ఞానము మరియు అనుభవాలను నేర్చుకుంటారు; మరియు ఆత్మ నుండి పొందిన భావనలపై పనిచేయుటకు విధానాలను ప్రణాళిక చేయుము

### సలహాసభకు ముందు

- స్థానిక బాధ్యతలను, అవకాశాలను, సవాళ్ళను నాయకులు గుర్తిస్తారు, మరియు చర్చించుటకు ఒక విషయమును ప్రార్థనాపూర్వకంగా ఎంపిక చేయుము.
- ప్రతీఒక్కరు ఆత్మ యొక్క నడిపింపును వెదకుతారు.
- ప్రతీఒక్కరు ఆలోచనలు మరియు అనుభవాలను పంచుకొనుటకు సిద్ధపడతారు.

### సలహాసభ యందు

- గత సమావేశాలనుండి వారు పొందిన భావనలపై పనిచేసిన అనుభవాలను పంచుకొనుటకు సభ్యులను నాయకులు ఆహ్వానిస్తారు.
- ప్రతీఒక్కరు విషయము గురించి కలిసి సంప్రదించి, ఒకరికొకరు విని, మరియు ఆత్మ యొక్క నడిపింపును వెదకుతారు.
- నాయకులు ముఖ్యమైన విషయాలను సంక్షిప్తపరచి, పనిచేయుటకు ఆహ్వానిస్తారు.

### సలహాసభ తరువాత

- ప్రతీఒక్కరు కలిసి మరియు వ్యక్తులుగా భావనలు మరియు ఆహ్వానాలను పంచుకుంటారు.
- ప్రతీఒక్కరు భవిష్యత్తు సమావేశాలలో తమ అనుభవాలను పంచుకొనుటకు సిద్ధపడతారు.



"REVELATION IS SCATTERED AMONG US." [1]

ELDER NEIL L. ANDERSEN

"WE ARE HIS HANDS." [2]

PRESIDENT DIETER F. UCHTDORF

PRAYER ICON FROM GETTY IMAGES

వివరణలు

1. Neil L. Andersen, in Adam C. Olson, "Handbook Training Emphasizes Work of Salvation," *Ensign* or *Liahona,* Apr. 2011, 76.
2. Dieter F. Uchtdorf, "You Are My Hands," *Ensign* or *Liahona,* May 2010, 68.

## కలిసి సంప్రదించుటకు సూత్రములు

అన్నీ సలహాసభలు ఒకేవిధంగా ఉండవు. ప్రభువును మీకు బోధింపనియ్యుము. మీరు ప్రారంభించుటకు కొన్ని సూత్రములు ఇక్కడున్నాయి:

1. సలహాసభల యొక్క ఉద్దేశము స్థానిక బాధ్యతలు, అవకాశాలు, మరియు సవాళ్ళు గురించి కలిసి సంప్రదించుట; ఒకరినొకరి అంతర్జ్ఞానము మరియు అనుభవాలనుండి నేర్చుకొనుట; మరియు ఆత్మనుండి పొందిన భావనలపై పని చేయుటకు విధానాలను ప్రణాళిక చేయుము.
2. ఒక సలహా సభ క్రియకు— వ్యక్తిగత మరియు గుంపు ప్రణాళికలకు, ఆత్మ చేత నడిపించబడి, ప్రభువు యొక్క కార్యమును నెరవేర్చుటకు సమావేశము వెలుపల పనిచేయుటకు నడిపించబడాలి (సి మరియు ని 43:8–9 చూడుము).
3. సలహాసభలు చర్చను నడిపించుటకు మరియు బలపరచుటకు, లేఖనాలను మరియు కడవరి దిన ప్రవక్తలు మరియు అపోస్తులులు, మిగిలిన ప్రధాన అధికారులు, మరియు ప్రధాన నాయకుల మాటలను ఉపయోగించాలి. ఈ విధంగా, ప్రేరేపించబడిన సంఘ నాయకుల మాటలు కోరములు, గుంపులు, మరియు ఉపశమన సమాజములు ముఖ్యమైన అవసరాలను మాట్లాడుటకు సహాయపడగలవు.
4. చర్చలు వ్యక్తులైన సభ్యులు లేక కుటుంబాల గురించి రహస్యమైన లేక సున్నితమైన సమస్యలను తాకరాదు.
5. సలహాసభ అధ్యక్షత్వము యొక్క సభ్యుడు లేక గుంపు నాయకత్వము చేత నడిపించబడినప్పటికినీ, అతడు లేక ఆమె పంచుకొనుటను అధిగమించరాదు. నాయకుడు చర్చ కొరకు ఒక సమస్యను పరిచయం చేయును మరియు ఆత్మ చేత నడిపించబడినట్లుగా, ఆలోచనలు మరియు అనుభవాలను పంచుకొనుటకు ప్రతీఒక్కరిని ఆహ్వానించును.
6. ఏ ఒక్కరూ, పాల్గొనుటకు ఒత్తిడి చేయబడినట్లుగా భావించరాదు, ప్రతీఒక్కరు విమర్శించబడతారనే భయములేకుండా వాఖ్యానాలను మరియు అభిప్రాయాలను పంచుకొనుటకు క్షేమంగా భావించాలి.
7. సాధ్యమైనచోట, వృత్తాకారములో కూర్చోనుట, పంచుకునే ఆత్మను పెంచుటకు మరియు చర్చను ప్రారంభించుటకు సహాయపడగలదు.

## మొదటిఆదివారము సలహాసభల కొరకు సాధ్యమైన విషయాలు

సలహాసభలలో చర్చించుటకు విషయాల కొరకు అభిప్రాయాలు, వార్డు సలహాసభ, అధ్యక్షత్వ సమావేశాలు, ప్రాంతీయ ప్రణాళిక, సభ్యులకు పరిచర్య చేయుట నుండి  నాయకుల భావనలు మరియు పరిశుద్ధాత్మ నుండి భావనలనుండి వచ్చును. క్రింది విషయాలు సూచనలు మాత్రమే. ప్రసంగించుటకు వారు ప్రేరేపించబడుటకు నాయకులు మిగిలిన అవసరాలను ఎరిగియుండవచ్చు.

- మన వేర్వేరు బాధ్యతలన్నిటిని మనము ఏవిధంగా ప్రాధాన్యపరచగలము?
- మనము దేవునికి ఎలా దగ్గరకాగలము మరియు మన జీవితాలలో, మన గృహాలలో ఆత్మనుండి ఎక్కువ నడిపింపును పొందగలము?
- మన స్నేహితులు మరియు పొరుగువారితో సువార్తను ఎలా పంచుకొనగలము? (ఆల్మా 17 చూడుము).
- అయోగ్యమైన మీడియా మరియు అశ్లీల చిత్రములనుండి మనల్నిమనం మరియు మన కుటుంబాలను ఎలా కాపాడుకొనగలము? (సి మరియు ని 42 చూడుము).
- మన పిల్లలు మరియు మన వార్డులోని యువతకు ఉపదేశించుటకు మరియు బలపరచుటకు సహాయపడుటకు మనమేమి చేయగలము?
- మన కోరము, గుంపు, లేక ఉపశమన సమాజములో ఐక్యతను మనము ఏవిధంగా హెచ్చించగలము? (మోషైయా 18:19 22 చూడుము)
- కుటుంబ చరిత్ర మరియు దేవాలయ ఆరాధనలో మనమేవిధంగా ఎక్కువగా చేర్చబడగలము?
- మన ప్రశ్నలకు మనము జవాబులను మరియు సువార్త యొక్క లోతైన జ్ఞానమును వెదకినప్పుడు ప్రభువు యొక్క సహాయమును ఎలా ఆహ్వానించగలము?
- తల్లిదండ్రులు గృహములో ఉత్తమమైన నాయకులుగా ఎలా కాగలరు?
- మనము ప్రభువును, ఆయన సువార్త గురించి మన సాక్ష్యములను ఎలా బలపరచగలము మరియు ఆత్మీయంగా తనపై ఆధారపడుటకు మన కుటుంబాలకు సహాయపడగలము?
- పరిచర్య చేయుట అనగా అర్థమేమిటి? మన చుట్టూ ఉన్నవారికి మనమేలా పరిచర్య చేయగలము? (1 పేతురు 4:11 చూడుము).

సాధ్యమైన యెడల, సభ్యులకు విషయమును ముందుగా తెలుపుటకు కోరవచ్చు, ఆవిధంగా వారు దానిని చర్చించుటకు సిద్ధపడి రాగలరు.



## రెండవ మరియు మూడవ ఆదివారపు సమావేశాలు

ప్రతీ నెల రెండవ మరియు మూడవ ఆది వారమున, మెల్కీసెదకు మరియు ఉపశమన సమాజములు జీవిస్తున్న ప్రవక్తలు, అపోస్తులులు, మరియు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశము నుండి మిగిలిన సంఘ నాయకుల బోధనలను అధ్యయనం చేస్తారు. ఇటీవల జరిగిన సమావేశమునుండి ఏ సందేశమైనా చర్చించబడవచ్చు.

బిషప్ లేక స్టేకు అధ్యక్షత్వము అందించి నప్పటికిని, అనేక సందర్భాలలో, కోరము అధ్యక్షత్వము, గుంపు నాయకత్వము, లేక ఉపశమన సమాజ అధ్యక్షత్వము సభ్యుల అవసరతలపై ఆధారపడి అధ్యయనము చేయుటకు ఒక సమావేశ సందేశమును ఎంపిక చేస్తారు. మొదటి ఆదివారము సలహాసభలో చర్చించబడిన విషయమునకు సంబంధించిన ఒక సందేశమును ఎంపిక చేయవచ్చు, లేక ఆత్మ యొక్క ప్రేరేపణపై ఆధారపడిన మరొక సందేశమును వారు ఎంపిక చేయవచ్చు. ఎంపిక చేయబడిన సందేశములు సభ్యులు ముందుగా చదువుటకు మరియు అంతర్ జ్ఞానములు పంచుకొనుటకు సిద్ధపడి వచ్చుటకు ప్రోత్సహించుటకు విధానము లను నాయకులు మరియు బోధకులు కనుగొనవలెను.

**షారోన్ యుబాంక్**, "మీ దీపమును వెలిగించుము."

నీతిగల మరియు విశ్వాసులైన స్త్రీల చేత మేలు కొరకు వారి జీవితాలు ఎలా ప్రభావితం చేయబడినవో ఆలోచించ మని మీ కోరము లేక ఉపశమన సమాజ సభ్యులను అడుగుము. సహోదరి యుబాంక్ సందేశములో సంక్షిప్తపరచబడిన నీతిగల స్త్రీల యొక్క లక్షణాలలో ఒకటి లేక ఎక్కువను ఈ స్త్రీ ఎలా వివరిస్తుందో పంచుకొనుటకు కొందరు స్త్రీలను ఆహ్వానించుటకు ఆలోచించుము. "కడవరి దినాలలో సంఘము యొక్క సంఖ్యాపర మైన మరియు ఆత్మీయ వృద్ధి రెండిటిలో బలమైన శక్తిగా మనము ఎలా కాగాలమన్న దాని గురించి సహోదరి యుబాంక్ నుండి మనమేమి నేర్చుకోగలము?"

**నీల్ ఎఫ్. మారియట్**, "దేవునియందు నిలిచియుండుట మరియు గాయమును రూపుమాపుట"

పరలోక తండ్రి నుండి లేక వారి చుట్టూ ఉన్న వారినుండి వేరు చేయబడ్డామని భావించు సభ్యులకు సహాయపడగలదు. గాయమును రూపుమాపుట అనగా ఏమిటో గ్రహించుటకు మీరు బోధించు వారికి ఏది సహాయపడును? మీరు వేర్వేరు రకాల గాయముల చిత్రములను తీసుకొనిరావచ్చు. సహోదరి మారియట్ గాయమును ఎలా వివరించారు? దేవునితో, ఇతరులతో మన అనుబంధాలలో గాయములను ఏది కలుగ చేయును? మన జీవితాలలో గాయములను బాగుచేయుటకు సూచనల కొరకు సహోదరి మారియట్ యొక్క సందేశమును వెదకమని సభ్యులను ఆహ్వానించుము. దేవునికి మరియు ఇతరులకు దగ్గరగుటకు ఆత్మ చేయమని ప్రేరేపించిన దానిని వ్రాయుటకు సభ్యులకు సమయమియ్యుము.

**జోయ్ డి. జోన్స్**, "లెక్కకు మించిన విలువ"

మన దైవిక గుర్తింపును మనము గ్రహించినప్పుడు, మన జీవితాలలోనికి ప్రవహించే దీవెనలేవి? ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు, మీ కోరము లేక ఉపశమన సమాజ సభ్యులు సహోదరి జోన్స్ సందేశములోని మారియామా, రెనూ, మరియు తైయానా వృత్తాంతములను కలిసి పునర్వీక్షించగలరు. "మన దైవిక గుర్తింపును గుర్తుంచుకొని మరియు హత్తుకొనుటకు" సహాయపడుటకు సహోదరి జోన్స్ మనకిచ్చిన సలహా ఏది? దేవునికి వారి నిజమైన విలువను గ్రహించుటకు వారికి సహాయపడునట్లు, ఒక లేఖన భాగము లేక సహోదరి జోన్స్ యొక్క సందేశములోని వ్యాఖ్యానమును కనుగొని మరియు చర్చించుటకు సభ్యులను ఆహ్వానించుము. ఎవరైన అతడు లేక ఆమె దైవిక విలువను గుర్తు చేసుకొనుట అవసరమైన ఈ లేఖనములను లేక వ్యాఖ్యానాలలో ఒకటి పంచుకోమని వారిని ఆహ్వానించుము.

**డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్**, "ముగ్గురు సహోదరీలు"

అధ్యక్షులు ఉక్డార్ఫ్ యొక్క సందేశమును సమీక్షించుటకు ఒక విధానము కోరము లేక ఉపశమన సమాజ గుంపులను చిన్న గుంపులుగా విభజించుట. అధ్యక్షులు డీటర్ ఉక్డార్ఫ్ యొక్క సందేశములలో ఒకటి గురించి చదువుటకు ప్రతీ గుంపును మీరు నియమించగలరు. ప్రతీ గుంపు ఆ సహోదరికి తన సలహాను సంక్షిప్తపరుస్తూ ఒక లేఖ వ్రాయగలరు మరియు వారు వ్రాసినది మిగిలిన గుంపులతో వారు పంచుకొనగలరు. మూడవ సహోదరి వలె ఎక్కువగా ఉండుటకు మనమేమి చేయగలము? ప్రయాసపడుచున్న వారికి మన కోరము లేక ఉపశమన సమాజమును ఒక "సురక్షితమైన గృహము" గా ఎలా మనము చేయగలము?

**డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్**, "గృహము కొరకు ఆపేక్ష"



ఇతరులను దీవించుటకు మీరు బోధించు వారిని దేవుడు ఎలా ఉపయోగిస్తున్నాడో గుర్తించుటకు వారికి మీరేలా సహాయపడ గలరు? అధ్యక్షులు ఉక్డార్ఫ్ యొక్క సందేశములో వారి బలహీనతలను లక్ష్య పెట్టకుండా, దేవుని రాజ్యములో సేవ చేయుటకు ప్రయాసపడు వారికి చేయబడిన వాగ్దానముల కొరకు వెదకుతూ, "దేవుడు మిమ్మల్ని ఉపయోగించును," భాగమును పునర్వీక్షించుటకు మీరు వారిని ఆహ్వానించ గలరు. ఈ సందేశమును చదువుట సభ్యులు ఇతరులను దీవించుటకు— లేక వారిని దీవించుటకు దేవుడు ఇతరులను ఉపయోగించినప్పుడు వారు పంచుకోగల అనుభవాలను కూడా వారికి గుర్తు చేయును. ఈ చర్చ వలన వారు చేయుటకు ప్రేరేపించబడిన దానిని ధ్యానించుటకు సభ్యులకు సమయమునియ్యుము.

**బోన్నీ ఎల్. ఆస్కార్సన్**, "మనముందున్న అవసరాలు"

సహోదరి ఆస్కార్సన్ యొక్క సందేశము గురించి ఒక చర్చను ప్రారంభించుటకు ఒక విధానము, ప్రతీ ఒక్కరికి, పైన వ్రాయబడిన "ఈరోజు నేను ఎవరికి అవసరము?" కాగితమును ఇచ్చుట. కోరము లేక మీ ఉపశమన సమాజము యొక్క సభ్యులు ఈ ప్రశ్నకు జవాబులను ధ్యానించుటకు మరియు జాబితా ఇచ్చుటకు కొన్ని నిముషాలు తీసుకొనగలరు. అప్పుడు వారి జాబితాలోని జనులకు వారు ఎలా సేవ చేయగలరు— లేక ప్రేరేపించబడినట్లుగా పేర్లను చేర్చుటకు ఉపాయముల కొరకు సహోదరి ఆస్కార్సన్ యొక్క సందేశమును పరిశోధించగలరు. కొందరు వారు నేర్చు కొన్న దానిని పంచుకొనగలరు.

**డాల్లిన్ హెచ్. ఓక్స్**, "ప్రణాళిక మరియు ప్రకటన"

మీ కోరము, గుంపు, లేక మీ ఉపశమన సమాజము యొక్క సభ్యులు గృహము వద్ద, సమాజములో, మరియు సంఘములో కుటుంబ ప్రకటన చేత “బోధించబడి, జీవించుటకు” ఎల్డర్ ఓక్స్ యొక్క ఆహ్వానముపై ఎలా పని చేయగలరు? ఒకరినొకరితో ఉపాయములను పంచుకొనుటకు వారిని ఆహ్వానించుము. కుటుంబ ప్రకటన నుండి కొన్ని సిద్ధాంతపరమైన వ్యాఖ్యానాల కొరకు పరిశోధించుటకు కూడ అది సహాయపడగలదు? “కుటుంబమునకు ప్రస్తుతపు సవాళ్లకు” స్పందించుటకు ఈ వ్యాఖ్యానాలు ఎలా సహాయపడగలవు? ఎల్డర్ ఓక్స్ యొక్క సందేశములో నాలగవ భాగము అటువంటి వ్యాఖ్యానాల మాదిరులలో కొన్నిటిని కలిగియున్నది.

**డి. టాడ్ క్రిస్టాఫర్సన్, “పరలోకము నుండి వచ్చిన జీవాహారము”**

కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యుల మనస్సులో కలిగియుండు ప్రశ్నలు కొన్ని ఇక్కడున్నాయి: పరిశుద్ధత అనగా నేమి? మనము పరిశుద్ధతను ఎలా వెదకుతాము? సంస్కారములో పాల్గొనుట మన ప్రయత్నాలందు మనకు ఎలా సహాయపడుతుంది? ఈ ప్రశ్నలకు జవాబిచ్చుటకు ఎల్డర్ క్రిస్టాఫర్సన్ యొక్క సందేశమునుండి మాటలను సభ్యులు పంచుకొనగలరు? ఎక్కువ పరిశుద్ధముగా అగుటకు మన ప్రయత్నాలందు “సహ పరిశుద్ధులుగా” మనము ఒకరికొకరం ఎలా సహాయపడగలము?

**జెఫ్రీ ఆర్. హాలండ్, “చివరకు పరిపూర్ణులుగా ఉండుము”**

మీరు బోధించువారిలో కొందరు రక్షకుని బోధనలను జీవించుటకు వచ్చినప్పుడు, వారు తగియుండరని భావించవచ్చు. ఎల్డర్ హాలండ్ బోధించిన దానిలో ఈ విధంగా భావించు వారిని ఓదార్చి మరియు ప్రోత్సహించేది ఏమిటి? వారు “తగియుండరు,” అని భావించుటకు ప్రయాసపడుతున్న ఎవరితోనైనా వారు పంచుకొనులాగున ఈ సందేశములో దేనికొరకైనా వెదకుటకు కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులను మీరు ఆహ్వానించవచ్చు. లేక వారు “(క్రీస్తు) కొరకు గొప్ప ప్రేమ మరియు మెప్పును మరియు ఆయన వలె అగుటకు గొప్ప కోరికను” అనుభూతి చెందునట్లు వారిని ప్రేరేపించుటకు సందేశములో ఏదైనా వారు కనుగొనవచ్చు.

గారీ ఈ. స్టీవెన్సన్, “ఆత్మీయ గ్రహణము” మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులు ఎవరైనా సూర్య గ్రహణమును చూసిన అనుభవాన్ని కలిగియున్నారా? అలాగైతే, “ఆత్మీయ గ్రహణము” గురించి ఎల్డర్ స్టీవెన్ పంచుకొన్న సారూప్యతను వివరించుటకు వారిలో ఒకరిని మీరు ఆహ్వానించగలరు? యేసు క్రీస్తు మరియు ఆయన సువార్త యొక్క పరిమాణము, ప్రకాశము, మరియు వెలుగు యొక్క ఆత్మీయతను ఆపివేయగల” ఆటంకాలేవి? “సువార్త యొక్క అందము, ఆత్మీయతను మరియు పరలోకపు వెలుగు” నుండి మనల్ని సామాజిక మీడియా ఎలా పరధ్యానము కలిగిస్తాయి”? ఆత్మీయ అంధకారము నుండి మనల్ని కాపాడునట్లు “సువార్త అద్దములను” మనము ఎలా ధరించగలము? ఒక సువార్త దృష్టికోణము నిర్వహించుట గురించి ఎల్డర్ స్టీవెన్సన్ యొక్క సాదృశ్యత మనకు ఏమి బోధించును?

**క్వింటిన్ ఎల్. కుక్, “నిత్యమైన ప్రతీరోజు”**

ఎల్డర్ కుక్ యొక్క సందేశము వేర్వేరు విధానాలలో వినయముగా ఉండుటకు ప్రయాసపడుట యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేయును. ఆయన బోధించిన దానిని చర్చించుటకు ఒక విధానము, సభ్యులను రెండు గుంపులుగా విభజించుట. వినయము వృద్ధి చేయుటకు మనకు సహాయపడగలవి ఎల్డర్ కుక్ యొక్క సందేశములోని సూచనల కొరకు వెదకమని ఒక గుంపును, మరియు జనులు గర్వమును ప్రత్యక్షపరచు విధానముల కొరకు వెదకమని అడుగుము. సభ్యులు తమ జీవితాలలో “ప్రతీరోజు వినయమును” ఎక్కువగా చూపగల విధానములను మరియు దేవునిని కలుసుకొనుటకు ఈ వినయము వారికి ఎలా సహాయపడగలదో కూడ సభ్యులు పంచుకొనగరు.

రోనాల్డ్ ఎ. రాస్బాండ్, “దైవిక రూపకల్పన ద్వారా”

ఎల్డర్ రాస్బాండ్ యొక్క సందేశము గురించి చర్చను ప్రోత్సహించుటకు, కొందరు సభ్యులను ఒక కుట్టే నమూనాను, బ్లూప్రింటును, లేక ఒక రసీదు, ఒక వంట తయారీవిధానము మరియు ఇవి ఎందుకు సహాయకరమైనవో ప్రసంగమును తెచ్చుటకు కొందరు సభ్యులను ఆహ్వానించుట సహాయకరమైనది. వారి జీవితాల కొరకు దేవుని యొక్క రూపకల్పనను గుర్తించుటకు సభ్యులను ఎల్డర్ రాస్బాండ్ యొక్క సందేశము నుండి ప్రేరేపించే బోధనలు లేక మాదిరులేవి? తరగతి సభ్యులను ప్రభువు నడిపించుటను వారు చూసిన అనుభవాలను వారు పంచుకొనగలరు? ఆయన నడిపింపును వారు “విలువైనదిగా” చూచినట్లు దేవునికి చూపుటకు వారేమి చేసారు? దేవుని యొక్క “దైవిక నమూనా” గుర్తించుట ఎందుకు ముఖ్యమైనది”?

**రస్సెల్ ఎమ్. నెల్సన్. “మోర్మన్ యొక్క గ్రంథము: అది లేకుండా మీ జీవితం ఎలా ఉంటుంది?”**

ఈ మూడు ప్రశ్నలను గూర్చి ఆలోచించమని అధ్యక్షులు నెల్సన్ సభ్యులను ఆహ్వానించారు: (1) “మోర్మన్ గ్రంథము లేకుండా మీ జీవితం ఎలా ఉంటుంది?” (2) “మీకు ఏమి తెలిసియుండేది కాదు?” (3) “మీకు ఏమీ ఉండేది కాదు?” ఈ ప్రశ్నలు ధ్యానించమని మరియు వాటికి వారేలా జవాబిస్తారో పంచుకోమని మీ కోరము లేక గుంపు లేక ఉపశమన సమాజపు సభ్యులను అడుగుము. “వజ్రాలు లేకు కెంపుల” కంటే ఎక్కువగా మోర్మన్ గ్రంథమునకు విలువిచ్చుటకు ఈ సందేశములో వారిని ప్రేరేపించినట్లుగా వారు కనుగొన్నదేమిటి?

**డేల్ జి. రెన్లండ్, “యాజకత్వము మరియు రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తః శక్తి”**

రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తః త్యాగము యొక్క దీవెనలు వారికి లభ్యమగునట్లు యాజకత్వము ఎలా సహాయపడుతుందో గ్రహించుటకు మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులకు మీరేలా సహాయపడతారు? మీరు ఈ రెండు శీర్షికలను బోర్డుపై వ్రాయవచ్చు. “యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము మనకెందుకు అవసరము” మరియు “యాజకత్వము ప్రాయశ్చిత్తఃము యొక్క దీవెనలను మనకు ఎలా ఇచ్చును.” తరువాత ప్రతీ శీర్షిక క్రింద వ్రాయుటకు వాక్యభాగాలను వెదకుతూ, ఎల్డర్ రెన్లండ్ యొక్క సందేశమును పరిశోధించుటకు సభ్యులను ఆహ్వానించుము. యాజకత్వము మరియు దాని విధులు పరలోక తండ్రి తన బిడ్డల కొరకు ఆయన ఉద్దేశమును నెరవేర్చుటకు ఎలా సహాయపడతాయి?

**డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్, “పరలోక వెలుగును వహించువారు”**

అధ్యక్షులు ఉక్డార్ఫ్ యొక్క సందేశమును పరిశోధించుటకు మరియు మన జీవితాలలో దైవిక వెలుగును కలిగియుండుట లేక లేకపోవుట ఎలా ప్రభావితం చేస్తుందో గుర్తించమని సభ్యులను ఆహ్వానించుము. అధ్యక్షులు ఉక్డార్ఫ్ సూచించిన కొన్ని లేఖనాలను చదువుటకు మరియు ఆత్మీయ వెలుగుకు సంబంధించిన సత్యములను గుర్తించుటకు సభ్యులను మీరు ఆహ్వానించవచ్చు ఆత్మీయ వెలుగును వెదకుటలో స్వతంత్రత యొక్క పాత్ర గురించి సూర్యగ్రహణ ఉపమానము మనకేమి బోధించును? యేసు క్రీస్తు యొక్క దైవిక వెలుగును ఇతరులతో, ప్రత్యేకంగా మన కుటుంబాలు మరియు “వెలుగును

వెదకుచున్నమన యువతతో" పంచుకొనుటకు మనమేమి చేయగలము?

**హెన్రీ బి. ఐరింగ్, "ప్రభువు తన సంఘమును నడిపించును"**

వారి పిలుపు లేక మరొకరి పిలుపు దేవుని నుండి వచ్చిందనే విశ్వాసమును వృద్ధి చేయుటకు వారికి కలిగిన అనుభవాలను పంచుకొనుటకు మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులను ఆహ్వానించుము. వారు తమ విశ్వాసమును ఎలా సాధన చేసారు? పిలుపు దేవుని నుండి వచ్చిందని వారేలా నేర్చుకున్నారు? అధ్యక్షులు ఐరింగ్ యొక్క సందేశమును పరిశోధించుటకు మరియు ఆయన వ్యక్తిగత అనుభవమునుండి నేర్చుకొన్నవి మరియు మనల్ని నమ్ముటకు మరియు ప్రభువు పిలిచిన ఇతరులతో ఓపికగా ఉండుటకు మనకు సహాయపడగల సత్యములను గుర్తించమని సభ్యులను ఆహ్వానించుము.

**జీన్ బి. బింగమ్, "మీ సంతోషము పరిపూర్ణమగునట్లు"**

మనము క్రీస్తు నొద్దకు వచ్చినప్పుడు, జీవితపు కష్టములను లక్ష్యపెట్టకుండా, ఆనందమును ఎలా కనుగొనాలో గ్రహించుటకు సహోదరి బింగమ్ యొక్క సందేశము మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులకు సహాయపడగలదు. ఆమె సందేశమును చర్చించుటకు ఒక విధానము, సంతోషము అనే మాటకు నడిపించు బాటను బోర్డుపై గీయుట. బాటపై నిజమైన సంతోషమునకు నడిపించునట్లు సహోదరి బింగమ్ యొక్క సందేశము నుండి సూచనను వ్రాయుటకు కొందరు సభ్యులను ఆహ్వానించుము. సహోదరి బింగమ్ యొక్క సలహాపై పనిచేయుటకు వారు చేయగల విధానములను ఆలోచించమని సభ్యులను ప్రోత్సహించుము. వారి ఆలోచనలను పంచుకొనుటకు కొందరు సభ్యులను ఆహ్వానించుము.

**డేవిడ్ ఎ. బెడ్నార్, "అమితమైన గొప్ప, ప్రశస్తమైన వాగ్దానములు "**

మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులు ఎల్డర్ బెడ్నార్ యొక్క సందేశమును చర్చించుటకు సహాయపడుటకు, సబ్బాతును, దేవాలయమును, మన గృహాలను సూచించుటకు బోర్డుపై చిత్రములను మీరు ఉంచవచ్చు. ఎల్డర్ బెడ్నార్ సందేశమునకు సంబంధించిన భాగములను చదువుటకు మరియు సబ్బాతు దినము, దేవాలయము, మరియు గృహములు మనకు దేవుని యొక్క వాగ్దానముల పై దృష్టిసారించుటకు ఎలా సహాయపడతాయో బోర్డుపై వ్రాయుటకు సభ్యులను అడుగుము. మన జీవితాలలో ఈ



వాగ్దానములనుండి మన ఆసక్తిని గట్టిగా లాగివేయు విషయాలేవి? మనము వాటిని గుర్తుంచుకున్నామని నిశ్చయపరచుటకు మనము తీసుకొను మెట్లు ఏవి?

**హెన్రీ బి. ఐరింగ్, "మేలు చేయుటకు భయపడకుడి"**

లోకములో మేలు చేయుటకు ధైర్యమును మరియు విశ్వాసమును కనుగొనుటకు అధ్యక్షులు ఐరింగ్ యొక్క సందేశము సహాయపడగలదు. అధ్యక్షులు ఐరింగ్ పంచుకొన్న విశ్వాసులైన జనుల మాదిరులను సంక్షిప్తపరచుటకు కొందరు సభ్యులను మీరు ఆహ్వానించగలరు? ఇతరులకు ఎలా సేవ చేయాలో దానిగురించి ఈ మాదిరులు మనకేమి బోధిస్తాయి? మోర్మన్ గ్రంథమును అధ్యయనము చేయమని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ యొక్క సలహాను అనుసరించుట నుండి అధ్యక్షులు ఐరింగ్ చూసిన దీవెనలను పునర్వీక్షించుట ఈ సందేశమును చర్చించుటకు మరొక విధానము. మోర్మన్ గ్రంథమును అధ్యయనము చేయుట ద్వారా మనము చూసిన దీవెనలేవి?

**ఎమ్. రస్సెల్ బల్లార్డ్, "కష్టమైన ప్రయాణము కొనసాగును"**

ఎల్డర్ బల్లార్డ్ యొక్క సందేశమును గూర్చి చర్చను ప్రారంభించుటకు, ఎవరికైనా ఒక గమ్యమును కలిగి, వారు దారి తప్పినట్లుగా కనుగొన్న అనుభవమును పంచుకోమని మీరు ఆహ్వానించవచ్చు. ఇటువంటి మాదిరులు పరలోక తండ్రికి మన వ్యక్తిగత "కష్టమైన ప్రయాణమును" ఎలా సంబంధింపచేస్తాయి? తరువాత మన స్వంత జీవితాలలో సరియైన నడిపింపులో మనము ముందుకు సాగిన యెడల తెలుసుకొనుటకు మనకు సహాయపడగలవి ఎల్డర్ బల్లార్డ్ ఇచ్చిన సలహాను మరియు హెచ్చరికల కొరకు సభ్యులు వెదకగలరు. సభ్యులు తమ స్వంత మార్గములను ధ్యానించుటకు మరియు పరలోక తండ్రికి వారి "కష్టమైన ప్రయాణములో" ఇతరులకు సహాయపడి, ప్రోత్సహించు విధానములను చర్చించుటకు సమయమివ్వుము.

**నీల్ ఎల్. ఆండర్సన్, "ప్రభువు యొక్క స్వరము"**

మీ కోరము లేక మీ ఉపశమన సమాజపు సభ్యులు ఒక సర్వసభ్య సమావేశ సందేశములో తమకు ప్రత్యేకంగా అర్థవంతంగా భావించిన ఒక అనుభవమును పంచుకొనగలరు. ఈ సందేశములు వారికి ఎందుకు అర్థవంతమైనవి? సర్వసభ్య సమావేశ సందేశముల యొక్క ప్రాముఖ్యత మరియు వాటిని సిద్ధపరచుటలో చేర్చబడిన ప్రయత్నము మరియు ప్రక్రియ గురించి ఎల్డర్ ఆండర్సన్ బోధించిన దేమిటి? ఈ మాటలను మనము అధ్యయనము చేసి, లక్ష్యముంచాల్సిన అత్యావశ్యకతను ఈ జ్ఞానము ఎలా ప్రభావితం చేయాలి? ఇటీవల సర్వసభ్య సమావేశము నుండి ఆహ్వానముల జాబితాలను చేయుటకు ఆలోచించుము. ఈ ఆహ్వానములపై పనిచేయుటకు మనము చేసినదేమిటి?

## నాలగవ ఆదివారపు సమావేశములు

ప్రతీ నెల నాలగవ ఆదివారమున కోరములు, గుంపులు లేక మీ ఉపశమన సమాజములు ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండు మంది అపోస్తలుల కోరముచేత ఎంపిక చేయబడిన విషయమును చర్చిస్తారు. ఈ విషయములు ప్రతీ సర్వసభ్య సమావేశముతో తదనుగుణంగా సవరించ బడతాయి. తదుపరి సర్వసభ్య సమావేశము వరకు విషయము సబ్బాతు దినము. నాయకులు లేక బోధకులు క్రింద సూచించ బడిన సిద్ధాంతములు మరియు నేర్చుకొను ప్రోత్సాహకార్యక్రమాల నుండి ఎంపిక చేయ వచ్చు, వాటిలో కొన్నిటిని జతపరచవచ్చు, లేక సభ్యుల యొక్క అవసరాల ప్రకారము వారి స్వంతవి సృష్టించవచ్చు.

### సబ్బాతు దేవుడు మనకొరకు చేసిన దానిని గుర్తుంచుకొనే దినము.

చరిత్ర అంతటా, దేవుడు సబ్బాతుతో చేసిన గొప్ప కార్యములను అనుసంధానింపచేయును. ఈ గొప్ప కార్యములు సృష్టిని (ఆదికాండము 2:1–3 చూడుము), ఐగుప్తునుండి ఇశ్రాయేలు సంతతి నిర్గమము (ద్వితీయోపదేశకాండము 5:15), మరియు రక్షకుని యొక్క పునరుత్థానము (యోహాను 20:1–19, అపోస్తులు కార్యములు 20:7 చూడుము) కలిపియున్నవి. ఈ లేఖన భాగములను పునర్వీక్షించుటకు మరియు ఈ సంఘటనలను జ్ఞాపకముంచుకొనుట సబ్బాతు దినమును జ్ఞాపకముంచుకొనుటకు మనకు ఎలా సహాయపడతాయి? దేవుడు మనకు చేసిన గొప్ప కార్యములలో కొన్ని ఏవి? అన్వయించబడినట్లుగా, వారి కుటుంబాలలో ఇటువంటి ప్రశ్నలు చర్చించుటకు సభ్యులను ఆహ్వానించుము.

### యేసు క్రీస్తు సబ్బాతు యొక్క ప్రభువు.

సబ్బాతు ప్రభువు యొక్క దినముగా కూడా పిలవబడింది (ప్రకటన 1:10 చూడుము). యేసు క్రీస్తు సబ్బాతు యొక్క ప్రభువుగా ఎందుకు పిలవబడ్డాడని మీరనుకుంటున్నారు? (మత్తయి 12:8 చూడుము). వారి సబ్బాతు దిన అనుభవాలు యేసు క్రీస్తుపై కేంద్రీకరించు విధానములను ఆలోచించుటకు సభ్యులను ప్రేరేపించుటకు సహాయపడగల వచనాలను కొన్నిటిని కలిసి సమీక్షించుము. (ఉదాహరణకు, హీలమన్ 5:12 ; ఈథర్ 12:41 ; మొరోనై 10:12; సి మరియు ని 6:36— 37). సబ్బాతు దినము క్రీస్తును కెంద్రీకరింపచేయుటకు వారికి సహాయపడిన మిగిలిన వచనాలేవి? సబ్బాతు దినమంతటా రక్షకునిపై దృష్టిసారించుటకు మనకు సహాయపడుటకు మనముంచగల లక్ష్యములేవి?

### సబ్బాతును ఘనపరచుటకు యేసు క్రీస్తు మన మాదిరి

ఆయన మర్త్య పరిచర్యలో, సబ్బాతు దినము గురించి బోధించుటకు అవకాశాలను రక్షకుడు తీసుకున్నాడు. క్రింది వృత్తాంతాలను చదవమని మరియు సబ్బాతున యేసు చేసిన విషయములు మరియు ఆయన బోధించిన సూత్రముల జాబితాను చేయమని సభ్యులను అడుగుము: లూకా 6:1–11 ; 13:11–17 ; యోహాను 5:1–20 ; 9:1–16. క్రింది వచనములనుండి సబ్బాతు దినము గురించి మనము నేర్చుకొనగల ఇతర సూత్రములేవి?

రక్షకుని యొక్క మాదిరిని అనుసరించుటకు వారు చేయగల దానిని పంచుకొనుటకు సభ్యులను ఆహ్వానించుము.

### సబ్బాతు ఆరాధించే దినము.

ఆరాధించుట అనే మాటను బోర్డుపై వ్రాయుము మరియు దానికి సంబంధించిన మిగిలిన మాటలను వ్రాయమని తరగతి సభ్యులను అడుగుము. తరువాత మూడు వరసలను చేసి, ప్రతీ వరుసపైన ముందు, ఇప్పుడు, మరియు తరువాత మూడు మాటలను వ్రాయుము. ఆయన పరిశుద్ధ దినమున ప్రభువును ఆరాధించుటకు సంఘము ముందు, ఇప్పుడు, మరియు తరువాత మనము ఏమి చేయగలము? తరగతి సభ్యులు ఉపాయముల కొరకు మోషైయా 18:17— 19 మరియు మొరోనై 6 కలిసి చదవవచ్చు. సబ్బాతు దినమున వారి స్వభావములు మరియు క్రియలు ఆ దినమున ప్రభువును ఆరాధించుటకు వారికేలా సహాయపడతాయో ధ్యానించమని సభ్యులను ఆహ్వానించుము (నిర్గమకాండము 31:16— 17 చూడుము). సంఘ సమావేశములందు మన కుటుంబాలు మరియు వార్డు సభ్యులకు గల ఆరాధనా అనుభవమును మెరుగుపరచుటకు మనమేమి చేయగలము?

### సంస్కారములో పాల్గొనుట ఆత్మను ఎల్లప్పుడు మనతో కలిగియుండుటకు మనల్ని అనుమతించును.

బోర్డుపై క్రింది ప్రశ్నను వ్రాయుము: సంస్కారము మీ జీవితమును ఎలా ప్రభావితం చేస్తుంది? ఈ ప్రశ్నకు జవాబిచ్చుటకు, సిద్ధాంతము మరియు నిబంధనలు 20:77, 79లో సంస్కార ప్రార్థనలనుండి మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 59:9లోని సలహానుండి ఒక వాక్యభాగమును ఎంపిక చేసి చర్చించుటకు జంటలుగా పనిచేయుటకు సభ్యులను ఆహ్వానించుము. వారి వాక్యభాగమును సరిగా గ్రహించుటకు మరియు బోర్డుపై ప్రశ్నకు ఎలా జవాబిస్తారో చర్చించుటకు వారికి సహాయ పడునట్లు లేఖనాలను కనుగొనుటకు సమయాన్ని తీసుకొనుము. ప్రియమైన సంస్కార కీర్తనలను ఎంపిక చేయుటకు మరియు వాటిని కలిసి పాడుటకు తరగతి సభ్యులను మీరు ఆహ్వానించ వచ్చు. చెర్రిల్ ఎ. ఎస్ప్లిన్ "సంస్కారము— ఆత్మ కొరకు పునరుద్ధరణ," ఎన్సైన్ లేక లియహోనా, నవ. 2014, 12— 14 కూడా చూడుము.

### సబ్బాతు దినము ఇతరులకు సేవ చేసే దినము.

రక్షకుడు తన చుట్టూ ఉన్నవారికి సేవ చేసి మరియు దీవించిన విధానములనుండి సబ్బాతున ఇతరులకు సేవ చేయుట గురించి మనమేమి నేర్చుకొనగలము? మత్తయి 9:10–13 ; లూకా 19:1–9 ; యోహాను 11:32–46 ; 13:1–5, 12–17 ; మరియు 3 నీఫై 17:5–10 సమీక్షించుటకు మరియు చర్చించుటకు సభ్యులను ప్రోత్సహించుము. సబ్బాతున ఎలా సేవ చేయాలని వారు ఆలోచించినప్పుడు, ఈ లేఖనాలను గూర్చి ఆలోచించమని సభ్యులను అడుగుము. ఉదాహరణకు, వారు కుటుంబ సభ్యులకు సేవ చేయగలరు, గృహ మరియు దర్శించు బోధకులుగా, వారు పరిచర్య చేయుచున్న వ్యక్తులు మరియు కుటుంబాలను సమీపించ గలరు, కుటుంబ చరిత్ర పై పనిచేయగలరు, రోగులను దర్శించగలరు, లేక సువార్తను పంచుకొనగలరు. బహుశా సబ్బాతును ఇతరులకు వారేలా సేవ చేయగల విధానములను ప్రణాళిక చేయుటకు ఒక సలహా సభను సభ్యులు కలిగియుండగలరు.

